
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 05 ఆగష్టు 2025



# డ్యామ్ గట్టూ... హాంఫట్

- డ్యామ్ లో నల్ల గ్రానైట్
- యదేచ్ఛగా అక్రమ మైనింగ్
- నేతల దొంగాట
- గుట్టు చప్పుడు కాకుండా
- రాత్రికి రాత్రే తరలింపు

కూడేరు, ఆగష్టు 4 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పెన్నాఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఆనకట్ట రాజకీయ నాయకులకు చిరుల పంట వరప్రదాయనిగా మారింది. ఇక్కడకట్టువా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన నల్లరాయి గ్రానైట్ పనికి వస్తుందని పసి కట్టిన వ్యాపారులు యదేచ్ఛగా కొల్లగొడుతున్నారు. ఇంత జరుగుతు ఉన్నా రాజకీయ నాయకులు గానీ ప్రజా ప్రతినిధులు గాని విపక్ష పార్టీలు గానీ నోరు మెదపకపోవడం చూస్తూ ఉంటే ఏదో గూడుపుటాని జరుగుతుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంలో ఎందుకు నల్ల రాయని తరలిస్తున్నారు. ఎవరైనా అడిగితే పెద్దవాళ్ల పేర్లు చెబుతున్నారంటా.. దాంతో చుట్టుపక్కల రైతులు మనకు వచ్చింది ఏమిలే అన్నట్టు మిన్నకుండి పోవడం గమనార్హం,మరి సహజసిద్ధంగా ఏర్పడిన డ్యామ్ కట్టువా, గుట్ట సర్వేనెంబర్ 127 నుంచి మొదలుపెట్టి పడమటి వైపున ఉన్న మిట్ట ప్రాంతం వరకు ఆనకట్ట నిర్మితమైంది. క్రష్ గేట్లు ఏర్పాటు చేసి కట్టడం మినహా, మిగతా భాగమంతా ఆనకట్టకు రాతి కట్టడంతో పటిష్టపరిచారు. తూర్పు వైపున సర్వే నంబర్ 127 వరకు వచ్చేసరికి కట్టవా ప్రారంభమవుతుంది. అంటే సహజ సిద్ధంగా ఆనకట్ట మాదిరి డ్యామ్ కు భద్రతగా ఉంది. అయితే ఈ సర్వే నంబర్ 127 కట్టువా లో గ్రానైట్ రాయి ఉంది. ఆనకట్ట నిర్మించేటప్పుడు నదికి ఒక వైపున కానీ వీలైతే రెండు వైపులా కట్టువా కానీ కొండలు ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేసి ఆ కొండలను కలుపుతూ ఆనకట్టను నిర్మించడం ఆనవాయితీ. ఇక్కడ కూడా తూర్పు వైపు కొండకు మొదలుకొని పడమటి వైపున గుట్టకు అనుసంధానంగానే పీఏబీఆర్ నిర్మాణం జరిగింది. మనము డ్యామ్ కట్టడాన్ని ఎలా పరిరక్షించుకుంటామో డ్యామ్ కు ఆధారంగా ఉన్న కొండలను మట్టిగుట్టలను కూడా అదే స్థాయిలో పరిరక్షించుకోవాలి. ఆ కొండల్లో రాయిని పగలగొట్టడానికి గాని, మట్టిని తవ్వడానికి గాని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. అయితే డ్యాంకు అనుకుని ఉన్న కొండ ప్రాంతంలో ఖరీదైన నల్ల గ్రానైట్ ఉండడంతో నాయకులకు కన్ను పడింది.

## 1.డ్యాం గుట్టను పెకిలించి

డ్యాంకు ఆనుకొని ఉండడంతో అక్కడ మైనింగ్ చేయడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. అయితే రాజు తలుచుకుంటే దెబ్బల కొదవా...అన్నట్టు... దీని వెనక పెద్ద తలకాయలు పనిచేయడంతో అనుమతులు లేకున్నా గత కొంతకాలంగా ఇక్కడ గ్రానైట్ రాయిని పగలగొట్టి గుట్టు చప్పుడు కాకుండా రాత్రిపూట ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. అందుకోసం భారీ ఇటాచ్.. రవాణా వాహనాలు వినియోగిస్తున్నారు.

ఇంత జరుగుతు ఉన్నా అటువైపు కన్నెత్తి చూసి అధికారులే కరవయ్యారు.

## 2. రెండు పార్టీలు మిలాకత్

డోన్ ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారి ఫ్యాక్టరీకి అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే అధికార పార్టీ నాయకులు అండదండలు లేనిదే ఆయన ఆ సాహసం చేయడనేది జగమెరిగిన సత్యం, మరి విపక్షం ఏమి చేస్తున్నట్లు అన్న ప్రశ్న తలెత్తుతోంది. దీన్ని బట్టి చూస్తే నీకు ఇంత నాకింత.. నీకింత... అన్నా ధోరణిలో అక్రమ మైనింగ్ కు అన్ని వర్గాలు సహకరిస్తున్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది.

## 3.తహాశీల్దారు నాకు తెలియదే..

తహాశీల్దారు మహబూబ్ బాషా కొర్రకోడు గ్రామ పొలం సర్వేనెంబర్ 127 లో అక్రమ మైనింగ్ వ్యవహారం పై తహాశీల్దారు ను వివరణ కోరగా అవునా... నాకు తెలియదే... అదేవిధంగా గ్రామసర్వే ను అడిగితే ఏమో నాకు తెలియదు, ఏపీఎస్ హెచ్ డి పి ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను అడగగా అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవు. తహాశీల్దారు కూడా అవునా నాకు తెలియదే అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేయడం కోసమేరపు తరువాయి భాగం రేపటి కథనంలో

# యాడికి మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి







యాడికి, ఆగష్టు 4 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం యాడికి మండల కేంద్రంలో పర్యటించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో పాఠశాలలోని సదుపాయాల గురించి, భోజనం నాణ్యత మొదలైన వాటిపై మాట్లాడారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ వారికి తెలియజేశారు. పాఠశాల ఆవరణమంతా తిరుగుతూ విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని, కొన్ని మరుగుదొడ్లకు తలుపులు సరిగా లేవని వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడికి వచ్చిన పేషంట్లకు సరైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి అంతా తిరుగుతూ ముఖ్యంగా పేషెంట్లు అడ్మిట్ అయ్యే వార్డుని, మెడిసిన్ భద్రపరచు గదిని పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. అక్కడినుండి తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు, కమలపాడు రోడ్డులోని ముస్లిం షాదీ ఖానాను, సంత మార్కెట్లోని కళ్యాణ మండపమును పరిశీలించి వాటి నిర్మాణానికి మరియు మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ కి వెళ్లే దారి అంతా బురదమయం కావడంతో సిసి రోడ్డుకు తగిన నిధులు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో మరియు ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, సి ఐ ఈరన్న, మండల విద్యాధికారి కాశప్ప, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంత, రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, దడియాల ఆది, నంద్యాల రంగస్వామి, పెయింటర్ విజయ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కు 83 పిటీషన్లు

అనంతపురం , ఆగష్టు 4 (అనంత ప్రభ)

మహిళలు, వృద్ధుల ఫిర్యాదులను ప్రాధాన్యతగా గుర్తించి సకాలంలో పరిష్కారం చూపాలని శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయం “ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” లో జిల్లా ఎస్పీ గారు 83 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు



అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు.

# కేంద్రీయ విశ్వ విద్యాలయం ను సందర్శించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి

అనంతపురం, ఆగష్టు 4 (అనంత ప్రభ)

అనంతపురం గత నాలుగు రోజులు ముందు విద్యాలయంలో కొంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి వెంటనే స్పందించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించడం జరిగింది ఆ సమయంలో అస్వస్థతకు గురైన విద్యార్థులు కు వివిధ పరీక్షలు నిర్వహించగా వైరల్ ఫీవర్స్ తో పాటు దగ్గు మరియు జలుబు వంటి లక్షణాలు ఉన్నాయని వైద్యులు గుర్తించారు ఆ వెంటనే వైద్యులు చికిత్స అందించారు మరియు అక్కడే హెల్త్ క్యాంపు లు నిర్వహించారు ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం కోసం మరోసారి డీ యం హెచ్ ఓ సందర్శించి అక్కడి అధికారులతో మరియు



విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని పై వారితో మాట్లాడి తెలుసు కోవడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు వల్ల వైరల్ ఇన్ఫెక్షన్స్ వచ్చావని అందరికి నయము కావడం జరిగిందని తెలిపారు ఐన హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# అర్హులు అయినా ప్రతి పెద్ద వారికీ ఇల్లు మంజూరు చేయాలి. బి బి ఎస్.వ్యవస్థాపకులు.రామాంజినేయులు.

శింగనమల, ఆగష్టు 4 (అనంత ప్రభ)

నార్పల మండల తాసిల్దార్ గారిని మరియు ఎంపీడీఓ మమతా దేవి గారిని మరియు నార్పల స్థానిక సెక్రెటరీ గారిని కలిసి వినతి పత్రాలు అందజేసిన జై భీమ్ రామాంజినేయులు బి బి ఎస్ వ్యవస్థాపకులు మరియు భారతీయ భీమ్ సేన కమిటీ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు ఆధ్వర్యంలో ఈరోజు సోమవారం నార్పల పట్టణం నందు సర్వేనెంబర్ 197/2 లెటర్ నందు దాదాపు 15 సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు ఇంద్రమ్మ కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు మంజూరు చేశారు కానీ నేటికీ ఆ నిరుపేద కుటుంబాలకి ఇండ్లు మంజూరు చేయలేదు అదేవిధంగా ఆ నిరుపేద కుటుంబాల వారు అక్కడే ఉండి చిన్న చిన్న రేకుల షెడ్డులు మరియు కొంతమంది సొంత నిధులతో ఇండ్లు నిర్మించుకున్నారు. అయితే అక్కడ దాదాపు నాలుగు వందల యాభై కుటుంబాలు దాకా నివసిస్తున్నారు వారికి మౌలిక వసతులు కల్పించాలనిడెబ్బై ఏనిమిది సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ



చీకట్లో జీవిస్తున్నారని ఈ పేద వర్గాలు ఇంటి గుప్తాలు కూడా కడుతున్నారు కావున ఉన్నతాధికారులు స్పందించి ఈ నిరుపేద కుటుంబాల వారిని కరెంటు త్రాగునీరు సిమెంట్ రోడ్లు డ్రైనేజీ మరియు చిన్నపిల్లలకి అంగన్వాడి కేంద్రం ప్రాథమిక వేదశాల కల్పించాలని విన్నపత్రాలు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షులు గండి ఓబుళపతి. జిల్లా యూత్ ప్రెసిడెంట్ మంచాల రాజు. జై భీమ్ సురేష్. శ్రీకాంత్ కాలనీ నివాసులు రజియా గౌస్ లక్ష్మి సరస్వతి నరసమ్మ మౌనిక లత తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 05 08 2025 TUESDAY qxp_Layout 1 04-08-2025 10:07 PM Page 2



## వీఆర్ఏ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



యాడికి, ఆగష్టు 4 (అనంత ప్రభ)
యాడికి మండలము తూట్రాళ్లపల్లె గ్రామ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ అనారోగ్యంతో ఆదివారం మరణించారు. అతని అంత్యక్రియలు నిమిత్తం రామకృష్ణ భార్య నాగమ్మకి 15000 రూపాయలను రెవెన్యూ సిబ్బంది అందజేశారు. రామకృష్ణకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు కలరు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఆగష్టు 4 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే వృద్ధాశ్రమంలో బడిగించుల రాముడు భార్య తులసి కుమారులు బాలాజీ, శ్రీకాంత్ వీరి కుటుంబము శ్రీకాంత్ 15వ పుట్టినరోజు శుభ సందర్భముగా అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలియజేసి, శ్రీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, చందా లక్ష్మీదేవి, శంకరయ్య, కుమారి, నారాయణస్వామి తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఆగష్టు 4 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామానికి చెందిన ఎరువుల దుకాణం యజమాని కూచి వెంకటనారాయణ ఆరవ వర్ధంతి సందర్భంగా అతని కుమారుడు సూర్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమములోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## వీఆర్ఏ మృతికి నివాళులర్పించిన సర్పంచ్ సంజీవ రాయుడు




యాడికి, ఆగష్టు 4 (అనంత ప్రభ)
యాడికి మండలం తూట్రాళ్లపల్లి గ్రామ పంచాయతీ తలారిగా విధులు నిర్వహిస్తున్న లింగాల రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న తూట్రాళ్లపల్లి సర్పంచ్, వైకాపా మండల కన్వీనర్ సంజీవ రాయుడు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చురుకుగా సాగుతున్న హెచ్ ఎన్ ఎస్ ఎస్.రోడ్డు పనులు

ఉరవకొండ , ఆగస్టు 4 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల,మేరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్,కాలువ నిర్మాణ బృందం వారు,బోధపాటి గోవిందప్ప, కొర్రపాటి మల్లికార్జున, కళ్యాల గురు ప్రసాద్, ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(కొండ) మీదకు రహదారి నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. ప్రారంభించిన పనులను ఐదవ రోజు సాయంత్రం పర్యవేక్షించారు,కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు, టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించిన వైసిపి



యాడికి, ఆగష్టు 4 (అనంత ప్రభ)
తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల వైసీపీ నాయకులు మండల పరిధిలోని కమలపాడు మరియు చింతలాయపల్లి గ్రామాలలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ హామీలపై బాబు గారు ఇచ్చిన మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ద్వారా ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సంజీవరాయుడు, పేరం రామిరెడ్డి, మల్లికార్జున, వాసుదేవరెడ్డి, లక్కు రామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, హరీష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మిద్దె జయుడు, గురురెడ్డి, శంకర్ రెడ్డి,హరీష్ రెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం నియోజకవర్గంలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్



ధర్మవరం, ఆగష్టు 4 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గంలోని ఎల్సికే పురం భవిత్ సెంటర్ లో నేడు అఖిల భారతీయ సమాగం (యన్.ఈ.పి) ఐదవ వ వార్షికోత్సవం సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరానికి ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం వైద్య నిర్ధారణ శిబిరం (మెడికల్ అసెస్మెంట్ క్యాంపు) ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో, అన్ని వర్గాల వారికి సమాన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంప్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించి, భవిష్యత్తులో తగిన విధంగా సహాయ పరికరాలు, విద్యా వనరులు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయబడ్డాయి. జిల్లా విద్యాశాఖ, సమితి సభ్యులు మరియు నిపుణులైన వైద్య బృందాలు కలిసి ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... ప్రత్యేక అవసరాల పిల్లలు దేవుని ఆశీర్వాదం. వీరికి మన సమాజంలో సమాన స్థానం పొందేలా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. ట్రాన్స్పర్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, విద్యా-ఆరోగ్య సంబంధిత ప్రయోజనాలు అందిస్తూ పిల్లల భవిష్యత్తును వెలిగించేందుకు అనేక కార్యాచరణలు చేపడుతున్నాయి. ఈ రోజు నిర్వహిస్తున్న ఉచిత కృత్రిమ ఉపకరణాల ఎంపిక శిబిరం కూడా అలాంటి ప్రయత్నాల్లో ఒక భాగం. అలాగే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరుగుతోంది. అంతే కాకుండా మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చెందుతోంది. మంత్రి తరఫున పిల్లలకు మనస్ఫూర్తిగా ఆశీర్వచనాలు తెలుపుతున్నాను. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎవరికి ఎటువంటి సహాయం అవ-సరమైనా మా ఎన్డీఏ కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చు. మేము అందరి కోసం అందుబాటులో ఉంటాం. అని హరీష్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం పిల్లలకు మాత్రమే కాదు, వారి తల్లిదండ్రులకు కూడా ఒక ఆశాజ్యోతి. ఈ మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ ద్వారా అర్హులైన విద్యార్థులకు సకాలంలో అవసరమైన సహాయాలు, మద్దతులు అందించేందుకు ప్రభుత్వం, సంస్థలు కట్టుబడి ఉన్నాయని హరీష్ బాబు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, ధర్మవరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్, ఏ.పీ.సి. దేవరాజ్, సహిత విద్యా సమన్వయకర్త ఆనంద్ బాబు, ప్రాథమిక మున్సిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జే నాగప్ప, భవిత్ సెంటర్ సిబ్బంది, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ



ధర్మవరం, ఆగష్టు 4 (అనంత ప్రభ)
ధర్మవరం పోతుకుంట రోడ్ వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించామని తెలిపారు. ఈరోజు హరీష్ బాబు ఆసుపత్రికి ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతకుముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయి, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపా-యాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీ రోగులకు పెద్ద ఊరట లభిస్తోందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ, సాధారణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మరియు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సింగనమలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీసమావేశాలు విజయవంతం




శింగనమల, ఆగష్టు 4 (అనంత ప్రభ)
విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు సింగనమలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నాగేంద్ర కుమార్ హాజరయ్యారు.వివిధ ప్రాంతాల నుంచి వందల మంది విద్యార్థులు, విద్యార్థి నాయకులు హాజర-య్యారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం స్వార్థంగా పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఇందులో భాగంగా గతంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కోసం, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల కోసం అనేక రకాలుగా ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఇటువంటి పోరాట ఫలితంగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందయన్నారు. అలాగే ఫీజు రియంబర్స్మెంట్ మీద భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం విద్య కాషాయీకరణం చేపట్టిందని దాన్ని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వాలు కట్టుకున్నాయన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి సమస్యలను పరిష్కరించేందుకు కాకుండా దొంగ జీవోలు ఇచ్చి ఈరోజు విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను వెళ్ళనివ్వకుండా విద్యార్థి సమస్యలు తెలుసుకోకుండా విద్యార్థుల సమస్యలు చెప్పుకోకుండా చేస్తున్నారన్నారు. కేంద్రంలోని ప్రభుత్వ ఆధుని ఆదేశానుసారం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజ్యాంగ యంత్రం మీద దాడి చేసి రాజ్యాంగం మౌలిక సూత్రమైన బావ బకటన స్వేచ్ఛను అరిస్తున్నారన్నారు . ఆ జీవోను వెనక్కి తీసుకోకపోతే దీనిమీద భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్య కాషాయీకరణ కుట్రను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా రాష్ట్ర నాయకులు వై టి సిరమేష్, భంగి శివ, జిల్లా నాయకులు తరిమెలగిరి, రాచపల్లి సూర్య ప్రకాష్, భీమేష్, శివ, వెంకటేష్, వంశి, అరుణ్ రషీద్, నవీన్, ధనుష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ప్రజలకు ముఖ్య గమనిక



అనంతపురం, ఆగష్టు 4 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కూటమి యమ్.యల్.ఏ.అమిలినేని సురేంద్రబాబు గారి జన్మదిన వేళ శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు పూలహారాలు, బొకేలు, శాలువాలు, కేకులు తీసుకురావొద్దని, అందుకు తగ్గట్టుగా పెన్నులు, నోటుపుస్తకాలు మా-త్రమే తీసుకురావాలని తెలియజేస్తున్నాము.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు



కళ్యాణదుర్గం, ఆగష్టు 3(అనంత ప్రభ)
కళ్యాణదుర్గం అనంతపురం జిల్లా శెట్టూరు మండలం కరిడిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తుమాటి జయన్న, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు లక్ష్మణమూర్తి ఆహ్వానం మేరకు శ్రీనివాస కల్యాణమంటపంలో జరిగిన అనిల్ కుమార్ వెడ్స్ అనూషల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ సీనియర్ నాయకులు...

## మున్సిపల్ చైర్మన్,నరసింహ రాజు, వైస్ చైర్మన్ లు శ్రీమతి ప్రభావతి హనుమంతు. మరియు శ్రీమతి వెంకటరత్నమ్మ కు ఘన సన్మానం



మడకశిర, ఆగష్టు 4 (అనంత ప్రభ)
మున్సిపల్ చైర్మన్,నరసింహ రాజు, వైస్ చైర్మన్ లు శ్రీమతి ప్రభావతి హనుమంతు. మరియు శ్రీమతి వెంకటరత్నమ్మ గార్లను ఘన సన్మానం, అలాగే మడకశిర మున్సిపాలిటీ కి సంబంధించి వివిధ వార్డుల్లో నీటి సమస్య సిసి రోడ్ల సమస్య వీధి దీపాల సమస్య డ్రైనేజీ సమస్యల గురించి చర్చించడం జరిగింది అలాగే పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నీయమ,బోర్డు లు అలాగే ప్రధాన రహదారుల్లో వెల్కమ్ బోర్డు లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది ఇందుకు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లు కూడా సానుకూలంగా స్పందించి స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని అలాగే వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పెద్దలు జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం అన్న మరియు సీనియర్ నాయకులు ధర్మవరం సూర్యనారాయణ మరియు పట్టణ ప్రధాన కార్యదర్శులు రాము ధనుంజయ మరియు సీనియర్ నాయకులు హరి ప్రసాద్ మరియు సీనియర్ లాయర్ నాగభూషణ్ గారు జగదీష్ గారు మరియు హరికృష్ణ మురళి కిషోర్ నవీన్ పవన్ నరసింహ ప్రసాద్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మా కాలనీకి నీటి సమస్య ఎప్పుడు తీరుతుంది



శింగనమల, ఆగష్టు 4 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రం ఎస్సీ కాలనీలో తీరని నీటి సమస్య నీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ కాలనీ గ్రామస్తులు ఇప్పటికైనా అధికారులు స్పందించి 10 రోజులకు ఒకసారి అయినా వారానికి ఒకసారి అయినా నీళ్లు వదలమని ప్రాధాయపడుతున్నారు.
మరికొందరు రెండు కిలోమీటర్లు మేరకు వెళ్లి ఆటోలలో నీళ్లు తెచ్చుకుంటూ కాలం గడుపుకుంటున్నారు ఎస్సీ కాలనీలో మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత ఐదు నెలల నుంచి నీటి కొరత ఎక్కువ అవ్వడంతో సమస్య ఎవరికీ చెప్పుకోవాలో దిక్కుచూసినా అయోమయం పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు అధికారులు ఒకసారి తమ కాలనీకి వచ్చి కాలనీ వాసులతో సంభాషించి నీటి సమస్యని పరిష్కరించాలని ప్రాదయ పడుతున్నారు

# రైతుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

- కూటమి పాలనలో దయనీయ స్థితిలో అన్నదాతలు
- ఖరీఫ్ ప్రారంభమై 2 నెలలైనా 3.26 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు
- వర్షాలు కురవకపోతే పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రణాళిక ఏదీ?
- క్షేత్రస్థాయిలో వేధిస్తున్న ఎరువుల కొరత
- చీనీ పంటకు గిట్టుబాటు ధర లేని దయనీయం
- ఒక్క సమీక్ష నిర్వహించలేని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు
- హెచ్ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు విడుదల చేయాలి
- తక్షణం ఐఏబీ సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలి
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్
- రైతు సమస్యలపై కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మకు వినతిపత్రం అందజేత



అనంతపురం , ఆగష్టు 4 (అనంత ప్రభ)

కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతులు పెద్ద ఎత్తున పంట నష్టపోయే పరిస్థితులు వస్తున్నాయని, అయినా ప్రభుత్వంలో చలనంలేదని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో ఆదుకున్నారని, కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతాంగ సమస్యలపై సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైసీపీ నాయకులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..“ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతివృష్టి, అనావృష్టి కారణంగా పెద్ద ఎత్తున జిల్లాలో రైతులు నష్టపోయారు. గత ఏడాది బీమా అందించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా ఖరీఫ్‌లో వర్షాలు కురవలేదు. జూన్, జూలై మాసాల్లో ఆశించిన వర్షాలు పడలేదు. రైతులు ఆశగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు ఉంటే కేవలం 3.26 లక్షల మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 శాతం మాత్రమే సాగు చేస్తే అవి కూడా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇప్పటికే కార్తెలన్నీ అయిపోయాయి. పల్లెల్లో దారుణ పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉన్నాయి.

అలాంటి చోట్ల కూడా బోర్లలో నీరు లేవు. చెట్లు ఎండిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. కేవలం మాటలకే పరిమితం అవుతన్నారు. ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నారు. రైతులకు ధైర్యం చెప్పే పరిస్థితి లేదు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు సమీక్ష చేసిన పాపాన పోలేదు. ఆలస్యంగా వర్షాలు పడినా..ఒక వేళ వర్షాలు పడకపోయినా ఏం చేయాలన్న ఆలోచన చేయకుండా అందరూ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బోర్ల కింద, హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కింద వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకుంటే యూరియా, డీఏపీ లభించడం లేదు. యూరియా కొరత లేదని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రైవేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో యూరియా దొరడం లేదు. బస్తా యూరియాపై రూ.50 నుంచి రూ.150 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మరోవైపు తుంగభద్ర డ్యాం పొంగిపొర్లుతోంది. శ్రీశైలం డ్యాం నుంచి నీరు సముద్రంలోకి వెళ్లిపోతోంది. నీరు పుష్కలం వస్తున్నాయని చెబుతున్నా ఇప్పటి వరకు హెచ్ఎ ల్ నార్త్, సౌత్ కెనాల్‌కు నీరు వదల్లేదు. ఆ నీరయినా వస్తే ఆయకట్టులో పంటలు సాగు చేయవచ్చు. భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి. ఉద్యాన పంటలు కాపాడుకునే అవకాశం ఉంది. అయినా దీని గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏడాది కాలంలో 250 మంది ఆత్మహత్య చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 46 మంది ఆత్మహత్య చేసుకున్నారు. కానీ ఇంత వరకు రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరించని పక్షంలో రైతులతో కలిసి పోరాటం చేస్తాం” అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా చూడాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. గత ఏడాదికి సంబంధించి రైతు భరోసా (అన్నదాత సుఖీభవ) డబ్బుల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా ఇస్తానన్న రూ.20 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన 7 లక్షల మంది రైతులకు వెంటనే పెట్టుబడి సహాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చీనీ తోటలకు అనంతపురం జిల్లా ప్రసిది అని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 92 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు జరుగుతోందన్నారు. గతంలో టన్ను చీనీ రూ.40 వేలు పలుకుతుండగా ఇప్పుడు రూ.20 వేలకు మించడం లేదని పేర్కొన్నారు. చీనీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా ద్వారా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్ (ఐఏబీ) సమావేశం నిర్వహించి నీటి కేటాయింపులు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో వలసలు ప్రారంభం కాకుండా స్థానికంగానే గ్రామాల్లో ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఏరాశి నారాయణరెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ కుమార్, రైతు విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, గ్రీవెన్స్ సెల్ శింగనమల నియోజవర్గ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చెన్నంపల్లి వెంకటరెడ్డి, కొత్తపల్లి నాగలింగారెడ్డి, పు-రుషోత్తం, శ్రీనివాసులు, సుంకిరెడ్డి, నారాయణస్వామి, కసిరెడ్డి కేశవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు

# 25 న జిల్లా మహాసభలను జయప్రదం చేయండి - సిపిఐ జాఫర్

కూడేరు, ఆగష్టు 4 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి మంగళవారం రోజున కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అన్ని వర్గాల పట్ల చేస్తున్న మోసపూరిత వాగ్దానాలపై ప్రెస్ మీట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా అనంతపురంలోని 25-8-2025 తేదీన జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని స్వచ్ఛందంగా ప్రజలంతా కదిలి రావాలని సిపిఐ జాఫర్ అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి ఎన్డీఏ కూటమి చంద్రబాబు నాయుడు సీనియర్ ముఖ్యమంత్రి అపారమైనటువంటి అనుభవం ఉంది. మరి ఇవాళ రైతు ప్రజలను కాపాడే పద్ధతిలో ఉండాలా.... కానీ ఖరీఫ్ అంత అయిపోతావున్న మూడు నెలలు అవుతావుంది. దాదాపు మూడు లక్షల 3,39 వేల ఎకరాల్లో రైతుల పంట సాధారణ సాగు ఉంది. కేవలం ఆ రకంగా పంటివేయలే కేవలం 64,105 వేల మంది రైతులు పంట వేస్తున్నారంటే ఈ రాష్ట్రంలో రైతుల యొక్క పరిస్థితి ఎంత

దయనీయంగా ఉందో చంద్రబాబు ఒక సారి ఆలోచించలా , రైతుల యొక్క గోడను, ఆవేదనను ఇవాళ వినే పరిస్థితి లేదు. రైతుల యొక్క ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వమా లేక రైతులను నిరాశ్రయులను చేసే ప్రభుత్వం అని నేను అంటావున్న.. ఇవాళ ప్రభుత్వానికి సిగ్గుండాలి మీరు ఏమన్నారు అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేలు చొప్పున ఇస్తామని చెప్పారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కలిపి 20000 రూపాయలు ఇస్తామన్నారు. అయినా మాట తప్పారు ఏమంటా ఉన్నారు మొదట విడతా అని 7వేల రూపాయలు ఇచ్చారు 7000 ఏ మూలకు సరిపోవు కదా, మరి మీరు రైతుకు ఒకేసారి 20 వేల రూపాయలు ఇవ్వాలి కదా, ఇవాళ రైతుల ప్రజలను కాపాడడంలే అదేవిధంగా ఇవాళ ఉరవకొండ నియోజకవర్గం లో మైక్రో డ్రిప్ ఇరిగేషన్ కింద 898.68 కోట్ల రూపాయలను శాంక్షన్ అయితే పీఏబీఆర్ డ్యాం ఎడమ కుడి కాలువలకు 50000 ఎకరాల పంట కాలువల ద్వారా రైతుల సాగు చేసుకునే అవకాశం ఉంది. మైక్రో ఇరిగేషన్ అంతా అటుకెక్కించి ఆమిద్యాల లో బిందు సేద్య పరికరాన్ని అక్కడే పెట్టారు తుప్పుపడతా



ఉన్నాయి.మరి ఈ ప్రభుత్వానికి కనిపించదా... రైతులకు బిందు సేద్యం ద్వారా నీరు అందించేందుకు పైపులైన్ అంతా అయిపోయింది కదా మరి కనెక్షన్ ఇవ్వాలి కదా మరి ప్రభుత్వం ఏం చేస్తా ఉంది నిద్ర పోతూ ఉన్నారని హెచ్చరిస్తావన్నా మరి పీఏ బీఆర్ డ్యాం 11,30 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించబడింది. కలెక్టర్ ఉత్తరుడు ఇచ్చారు. మరి బడ్జెట్ ను కేటాయించాలి. డ్యాం నీరు లీకేజీని ఆపాలి. మరి మొత్తం అంతా 11.30 టీఎంసీలతో రైతులకు మైక్రో ఇరిగేషన్ ,బిందు సేద్యం ద్వారా నిరందించాలి.40 చెరువులకు నీరు నింపాలి. యాడికి కాలువను తవ్వాలి. అదేవిధంగా ఆ ప్రాంతంలో ఉన్న రైతులకు త్రాగునీరు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం, మరి హంద్రీనీవాకు వస్తే ఇది ఒక బహుత్రమైన పథకం 6 లక్షల ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందించే పథకం మరి కాలువను అంతా కమిషన్ల కోసం త్రవ్వి లైనింగ్ పనుల చేస్తా ఉన్నారు. మరి ఈ లైనింగ్ పనుల వల్ల రైతులకు ఏం ప్రయోజనం అని అడుగుతా ఉన్నాం, గత ప్రభుత్వం 6000 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ డిజైన్ చేశారు. మరి ఈ ప్రభుత్వం కాలువ లైనింగ్ పనులు చేపడితే మరి రైతులు పంట వేసుకునే పరిస్థితి ఉందా... మరి రైతు ప్రయోజనాలను దెబ్బ కొడుతూ ఎందుకు లైను పనులు చేస్తా ఉన్నారు. ఇలా హంద్రీనీవాకు లైనింగ్ పనులు చేసే భూగర్భ జలాలు పెరిగే పరిస్థితి ఉండదు.మరి దాంతో నష్టపోయేది హంద్రీనీవాపరవాహక ప్రాంత రైతులు వేల ఎకరాలలో బీడుగా మారే పరిస్థితి ఉంది. మరి ఈ కూటమి ప్రభుత్వానికి రైతు ప్రయోజనాలు పట్టవా... మరి రైతు ప్రయోజనాలను కాపాడకుండా రైతు ద్రోహిగా మిగిలిపోతారా మరి మీరు చెప్తా ఉన్నారు ఈ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేపడతానని అన్నారు మరి ఎక్కడ సమగ్రాభివృద్ధి హంద్రీనీవా కు లైనింగ్ కాంక్రీట్ పనులతో రైతులను నిరాశ్రయులను చేయడమేనా సమగ్రాభివృద్ధి నా అంటే మరి ఉమ్మడి అనంతపురం జిల్లాకు వర్షాల సమృద్ధిగా కురిచినప్పుడు డ్యాం రిజర్వాయర్లలో 50 టీఎంసీలు పైగా నీటిని నిలువ పెట్టుకుని సామర్థ్యం ఉండాలి. మేజర్ చెక్ డ్యాములు కట్టాలి. మరి రిజర్వాయర్లలో డ్యాములలో 50 టీఎంసీలు నీటిని నిలువు ఉంచారా... అది కూడా లేదు సమగ్ర అభివృద్ధి అంటే దూరదృష్టం ఉండాలి మరి ఎక్కడ సముద్రాభివృద్ధి అని అడుగుతున్నా ఈ ప్రాంతంలో కుటీర పరిశ్రమల రావాలి, గార్మెంట్ పరిశ్రమలు రావాలి,ఇలా అనంతపురం జిల్లాకి ప్రభుత్వ అవకాశాలు కల్పించాలి. కూటమి ప్రభుత్వం అనంతపురం జిల్లాకు ఏ రకమైన ప్రయత్నం చేయడంలేదు. అన్ని అబద్ధాలు మోసాలే తప్ప ఎక్కడ ప్రజలకు న్యాయం చేస్తా ఉన్నారు. రైతులకు ఎక్కడ న్యాయం చేస్తా ఉన్నారు. మరి ఈ ప్రాంతంలో గాలి మరల కు సుజలాన్ ఫ్యాక్టరీ లాంటి వాటికి రైతుల భూములు ఇస్తే 50000 నుండి మూడున్నర లక్ష వరకు పరిహారాన్ని చెల్లించి చేతులు దులుపుకుంటున్నారు. మరి ఈ ప్రాంతం గ్రామాలలో గాలిమరలకు భూములు ఇచ్చిన రైతులకు మీ గాలిమరలు సుజలాన్ ఫ్యాక్టరీ లాంటి వాటి ద్వారా రైతులకు గాని ప్రజలకు గాని ఏమైనా ప్రయోజనం ఉందా అని అడుగుతా ఉన్నా మరి ప్రభుత్వం ఏం చేస్తా ఉంది మరి ఎమ్మెల్యేలు ఏమి చేస్తా ఉన్నారు. రైతు ప్రయోజనాలను దెబ్బ కొట్టడమేనా సమగ్ర అభివృద్ధి అంటే వీటన్నిటి పైన అనంతపురం జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరఫున ఆగష్టు 25న పెద్ద ఎత్తున రైతులను అందరిని స్వచ్ఛందంగా కలుపుకొని బహిరంగ సభ ద్వారా ప్రభుత్వ యొక్క తీరును ప్రజలల్లో ఎండ కడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, తాలూకా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు పెరుగు సంగప్ప శ్రీరాములు మండల సహాయ కార్యదర్శి మలరాయుడు, రైతు సంఘం మండల కార్యదర్శి టి.రమణ, సిపిఐ సీనియర్ నాయకులు ఏం. వెంకటేశులు తదితరు పాల్గొన్నారు

## తాడిపత్రి నియోజకవర్గం నూర్ భాషా ముస్లిం ( దూదేకుల) సేవా సంఘం నూతన ప్రెసిడెంట్ గా దూదేకుల కోటేగంటి హుస్సేన్ పీరా ఎన్నిక




తాడిపత్రి , ఆగష్టు 4 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణం పుట్లూరు రోడ్డు టిటిడి కళ్యాణ మండపం దగ్గర నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం కార్యాలయం నందు ఈరోజు నూతన ప్రెసిడెంట్ దూదేకుల కోటేగంటి హుస్సేన్ పీరా, సెక్రెటరీ హొనూరు అప్ప గారి హుస్సేన్ పీరా , ట్రెజరర్ గూడూరు మహబూబ్ సాబ్, కుల పెద్దలు, గౌరవ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగినది

ఈ ఆగస్టు నెల 15/08/2025 తేదీ నుండి ,14/08/2026 తేదీ వరకు ఒక సంవత్సరం పాటు మన నూర్ భాషా ముస్లిం/(దూదేకుల) సేవా సంఘం ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా, ఎన్నుకున్నందుకు, సెక్రెటరీ, ట్రెజరర్, తాడిపత్రి నూర్ భాషా ముస్లిం/(దూదేకుల) సేవా సంఘం. సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదములు వారు తెలియజేయడం జరిగినది

## పెద్దమట్లగొంది గ్రామంలో కలుషితం నీరు తాగి దాదాపు 22 మంది గ్రామస్తులకు అస్వస్థత

శింగనమల, ఆగష్టు 4 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండలం పెద్దమట్ల గొంది గ్రామంలో కలుషితం నీరు తాగి 22 మంది గ్రామస్తులు అస్వస్థకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.... పెద్దమట్ల గొంది గ్రామంలో కలుషితం నీరు తాగి శనివారం రాత్రి 11 గంటల నుంచి దాదాపు 22 మంది గ్రామస్తులకు వాంతులు, విరోచనాలు, తలనొప్పి, జ్వరం తీవ్రంగా బాధపడుతున్నారన్నారు. సలకంచెరువు ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి వెళ్లగా తగ్గకపోవడంతో సోమవారం శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చామన్నారు. డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలియజేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వాటర్, పారిశుద్ధ్యంని పరిశీలించి తగు చర్యలు పునరావతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

డాక్టర్ మెడికల్ సూపర్డెంట్ రోహినాత్ మాట్లాడుతూ...దాదాపు ఏడు నుంచి పదిమంది వరకు వాంతులు విరోచనాలతో హాస్పిటల్ కి రావడం జరిగింది అన్నారు. డాక్టర్ పరిశీలించిన తర్వాత ఏ పేషెంట్ కు సీరియస్ గా ఏమీ లేదన్నారు. శింగనమల ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స అందిసా-మన్నారు. ప్రజలందరూ ఆందోళన చెందాల్సిన అవ-సరం లేదన్నారు 24 ఐ 7 డాక్టర్లను అందుబాటులో ఉంటారన్నారు. కిడ్నీల పైన బరువు పెరగడం అలాంటివి ఏమైనా...అత్యవసరం ఉంటే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తామన్నారు. ఆ గ్రామంలోకి





వైద్యాధికారిని సంప్రదించి ఎందుకు జరిగింది. ఏమని తెలుసుకొని అంతవరకు ప్రజలు పది నిమిషాల పాటు నీళ్లను కాచుకొని తాగాలని సూచించారు. వైద్యాధికారులు అందించే క్లోరిన్ టాబ్లెట్ లను అందిస్తామని ప్రజలు వాటిని సేకరించాలని తెలియజేశారు. ఇలాంటి కేసెస్ లన్ని ఫుడ్ పాయిజన్, వాటర్ కలుషితమయ్యే ఉంటాయని డాక్టర్ తెలిపారు. ఎందుకంటే ఒక పెళ్లి నుంచి వచ్చింది కాదు ఒక ఫంక్షన్ నుంచి వచ్చింది కాదు డిఫరెంట్ డిఫరెంట్ ఇళ్ల నుంచి ఇక్కడికి వచ్చారని ఆయన తెలిపారు. వాటర్ సమస్య వల్లే ఇలా అయిందని ఆయన తెలిపారు. తదుపరి టెస్టులను చేసి పేషెంట్లను అబ్జర్వేషన్ పెడతామని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు ఘన సన్మానం



కూడేరు, ఆగస్టు 4 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ సచివాలయం నందు సుదీర్ఘంగా ఐదు సంవత్సరాలు పాటు ప్రజలకు సేవలు అందించి బదిలీపై వెళుతున్న గ్రామ సచివాలయ ఉద్యోగుల కు గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పూలహారాలతో శాలవాలను కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వడ్డే రమాదేవి ప్రసంగిస్తూ 5 సంవత్సరాల పాటు ఒకే చోట ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ సుదీర్ఘంగా గ్రామ ప్రజలలో సోదర, సోదరీ భావంగా కలిసిమెలిసి ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించి బదిలీపై వెళ్లడం కొంచెం బాధగా అనిపించినా... బదిలీపై వెళ్లడం సర్వసాధారణమైనని సర్పంచ్ వడ్డే రమాదేవి అన్నారు. ఎక్కడికి వెళ్లినా, ఎక్కడ ఉన్న విధి నిర్వహణ పట్ల బాధ్యతగా పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి మరింత ఉన్నతమైన పదవులను అధిరోహించాలని సర్పంచ్ ఆకాంక్షించారు.



AP 4PG 05 08 2025 TUESDAY qxp_Layout 1 04-08-2025 10:07 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com